GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 8 | సంచిక :131 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 01-12-2025 | పేజీలు : 3

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం

**-అన్నాచెల్లితో సహా నలుగురు మృతి**

**టి మీడియా, నవంబరు 30,న్యూఢిల్లీ:** దక్షిణ ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శనివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు చెప్పుల దుకాణంలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో అన్నాచెల్లితో సహా నలుగురు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఆ భవనంలో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు లేవని అగ్నిమాపక అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సతేందర్ గుప్తా(38), అతని సోదరి అనిత(40)గా గుర్తించారు. గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మరో ఇద్దరు బాధితులను గుర్తించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. 25% కాలిన మమత(40) అనే మహిళను అధికారులు రక్షించి చికిత్స నిమిత్తం స్థానికి ఆసుపత్రికి తరలించారు. అగ్నిప్రమాదం వెనుక గల కారణాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



### బలమైన రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకే

# విజన్ డాక్యుమెంట్




- సీఎం రేవంత్ రెడ్డి
- 8, 9 ల్లో రైజింగ్ గ్లోబల్ సదస్సు

**టి మీడియా,నవంబర్ 30,హైదరాబాద్ బ్యూరో :** గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీని జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేసినట్లు వెల్లడించారు.

సంక్షేమ పథకాల అమలుకు విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేశామని, విజన్ డాక్యుమెంట్-2047లో రెండు ప్రధాన అంశాలుగా విజన్, స్ట్రాటజీ ఉన్నాయని సీఎం రేవంత్ తెలిపారు. ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలని పేర్కొన్నారు. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. విజన్ డాక్యుమెంట్‌లో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఐఎస్‌బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారంతో విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు.

### ప్రణాళికమైన అభివృద్ధికి చర్యలు

గ్రేటర్ హైదరాబాద్‌లో 4 రకాలుగా స్థానిక సంస్థల పాలన జరిగేదని రేవంత్? రెడ్డి అన్నారు. తెలంగాణను 3 విభాగాలుగా విభజించుకున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలపై ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

### మరిన్ని విమానాశ్రాయాలు వస్తాయి

కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నామన్నారు. తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు త్వరలో రాబోతున్నాయన్నారు.

### క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు

హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని రేవంత్? రెడ్డి అన్నారు. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను సులభంగా ఆకర్షించవచ్చని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తామని, కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మూడు అంశాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేశామన్నారు. ఆదాయం పెంచి పేదలకు పంచే విధానంతోనే తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తయారు చేస్తామన్నారు.

### 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే మా లక్ష్యం

న్యూట్రిషన్ పెంచి నాణ్యమైన ఆహారం ఇచ్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. భారత ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ భాగస్వామ్యం 5 శాతంగా ఉందని, దానిని, 10 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.

### బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తాం

ప్రజాభవన్‌లో వార్ రూమ్ ఏర్పాటు చేశామని, దానిని ఉపముఖ్యమంత్రి భట్టి పర్యవేక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణకు చైనా, జపాన్, జర్మనీ, సౌత్ కొరియా, సింగపూర్ దేశాలు ఆదర్శమని, పొరుగు రాష్ట్రాలతో తమ పోటీ కాదన్నారు. అభివృద్ధి చెందిన దేశాలతోనే మా పోటీ అని సీఎం స్పష్టం చేశారు. ఆయా దేశాల నుంచి బడా పారిశ్రామికవేత్తలను ఆకర్షించి తెలంగాణకు పెట్టుబడులు తీసుకురానున్నట్లు తెలిపారు.

13న ఫుట్?బాల్? దిగ్గజం లియోనల్ మెస్సీ డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. విజన్ డాక్యుమెంట్ స్టాళ్లను పెద్దఎత్తున ప్రజలు సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్ 13న ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ వస్తున్నారని, ఉప్పల్ స్టేడియంలో ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఆయన ఆడతారని తెలిపారు.

### సింగరేణికి జెన్‌కో

# బకాయి రూ. 29,000 కోట్లు

- పదేండ్లలోనే రూ. 19 వేల కోట్లు




**టి మీడియా, నవంబరు 30,హైదరాబాద్ బ్యూరో:** సింగరేణి సంస్థ ప్రతిరోజూ సు మారు లక్ష మెట్రిక్ టన్నులకుపైగా బొగ్గు ను రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలోని థర్మ ల్ విద్యుత్తు కేంద్రాలకు సరఫరా చే స్తోంది. అలాగే మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని 1200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం (ఎస్‌టీపీపీ)లో ఉత్పత్తి అయ్యే మొత్తం విద్యు త్తును కూడా ప్రభుత్వం తీసుకుంటోంది. ఇలా అటు బొగ్గు, ఇటు విద్యుత్తును సరఫరా చేసినా.. ప్రభుత్వం నుంచి రావా ల్సిన మొత్తం మాత్రం విడుదల కావడం లేదు. దీనితో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల మొత్తం రూ. 29,000 కోట్లకు చేరింది. ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించిన కాలంలో (2014 నుంచి 2023 నవంబర్ వరకు) పేరుకుపోయిన బకాయిలు రూ. 19,000 కోట్ల వరకు ఉన్నాయి. అయితే ప్రతియేటా కొంత కొంత మొత్తంలో సిం గరేణికి బకాయిలను అప్పటి ప్రభుత్వం చెల్లిస్తూ వచ్చింది. దీనితో సుమారు పదేండ్లలో సింగరేణికి రావాల్సిన బకాయిలు సుమారు రూ. 19,000 కోట్లమేర పేరుకుపోయాయి. అయితే 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. రాష్ట్రానికి వస్తున్న ఆదాయంలో గరిష్టంగా అంతకుముందు ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకే సరిపోతోందని చెబుతూ వ స్తోంది. దీనితో ఇతర పథకాలకు, కాంట్రాక్టులకు చెల్లించాల్సిన మొత్తాన్ని పెం డింగులో పెడుతూ వస్తోంది. ఇదే విధం గా బొగ్గు, విద్యుత్తు సరఫరా చేసినా.. గడిచిన పదేండ్లలో సింగరేణికి ప్రత్యేకంగా చెల్లింపులు ఏమీ చేయకపోవడంతో కేవలం రెండంటే.. రెండేండ్లలోనే రూ. 10,000 కోట్ల మేర బకాయిలు పెరిగిపోయాయి. దీనితో సింగరేణికి రావాల్సిన మొత్తం బకాయిలు రూ. 29 వేల కోట్లకు చేరుకున్నాయి.

### ఆర్థిక ఒడిదుడుకుల్లో..

నిజానికి రాష్ట్రంలో అత్యధిక లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల్లో సింగరేణి ఏకైక సంస్థగా చెప్పవచ్చు. అయితే ప్ర భుత్వ నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడంతో ఆర్థికంగా కాస్త ఒడిదుడుకు లకు లోనవుతున్నట్టు సమాచారం. ఈయే డు వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. పైగా వర్షాలు మే నెలలోనే మొదలయ్యాయి. మొత్తంగా చూసుకుంటే.. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా మందగించింది. అంటే ఐదు నెలలపాటు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నామ మాత్రంగా కొనసాగింది. న వంబర్‌లో ఇప్పటివరకు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు, కార్మికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈనేపథ్యంలో ఈయేడు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం, గతేడాదికంటే ఎక్కువగా లాభాలను ఒడిసిపట్టుకోవడం ఇప్పుడు సింగరేణికి కత్తిమీద సాములా మారింది. ఇదే సమయంలో ప్ర భుత్వం నుంచి రావాల్సిన రూ. 29,000 కో ట్ల బకాయిలుకూడా సింగరేణిని మరింత ఇ బ్బందులకు గురిచేస్తుందనే చెప్పవచ్చు.

ప్రతి నెలా సుమారు రూ. వేయి కోట్ల వరకు ఉచి త విద్యుత్తు, సబ్సిడీలకు ప్రభుత్వం నుంచి నిధులను విడుదల చేస్తుంది. అలాగే.. సింగరేణి బకాయిల విషయంలోనూ ప్రతినెలా కొంతైనా నిధులు విడుదల చేస్తే.. ఆర్థిక ఒడిదుడుకుల నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉందని సింగరేణి కార్మిక, ఉద్యోగ వ ర్గాలు అంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సారించాలని..లేకపోతే ఈ బకాయిలు ఇలాగే పేరుకుపోతే.. గతంలో నెలకొన్నట్టుగానే ఆర్థిక ఇబ్బందులు సింగరేణిని చుట్టుముట్టే ప్రమాదం పొంచి ఉందని ఆయా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాష్ట్రంలో నిరంతర వెలుగులు విరజిమ్మేందుకు తీవ్రంగా చేయూతనిస్తున్న సింగ రేణికి.. బకాయిలను చెల్లిస్తూ.. ప్రభుత్వంకూడా చేయూతను అందించాలని కార్మిక వర్గాలు కోరుతున్నాయి.

### లక్ష టన్నుల బొగ్గు..

రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలో మొత్తం 5,580 మెగావాట్ల సామర్థ్యంతో నడిచే థర్మల్ విద్యుత్తు కేంద్రాలు ఉన్నాయి. వీటికి కనీసం ప్రతిరోజూ.. సగటున లక్ష టన్నుల బొగ్గును సింగరేణి సంస్థ సరఫరా చేయాల్సి ఉంటుంది. ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) ప్రకారం 75 వేల టన్నుల నుంచి లక్ష టన్నుల వరకు బొగ్గును సరఫరా చేస్తారు. గడిచిన రెండేండ్లుగా దీనికి సంబంధించిన బిల్లులు చెల్లించడం లేదు. ఇక సింగరేణి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఉన్న 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాల నుంచి ప్రతిరోజూ సగటున 22 నుంచి 25 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తిచేస్తూ.. రాష్ట్ర అవసరాలకే సరఫరా చేస్తోంది. 2025-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 4,742 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తిచేసి రాష్ట్ర అవసరాలకు సరఫరా చేసింది. ఈ విద్యుత్తుకు సంబంధించిన బిల్లులుకూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావడం లేదు.


## దిత్వా తుఫాను లో ముగ్గురు మృతి

**మంత్రి కెకెఎస్ఎస్ఆర్ రామచంద్రన్**



**టి మీడియా, నవంబరు 30,చెన్నై:** తమిళనాడులో దిత్వా తుఫాను కారణంగా వర్ష సంబంధిత సంఘటనలలో కనీసం ముగ్గురు మరణించారని రెవెన్యూ మంత్రి కెకెఎస్ఎస్ఆర్ రామచంద్రన్ ఆదివారం పేర్కొన్నారు. నిన్న సాయంత్రం నుండి వర్ష సంబంధిత సంఘటనలలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. టుటికోరిన్, తంజావూరులో గోడ కూలి ఇద్దరు వ్యక్తులు మరణించగా, మైలదుత్తురైలో 20 ఏళ్ల యువకుడు విద్యుదాఘాతం కారణంగా మరణించాడని ఆయన రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ సెంటర్‌లో తెలిపారు. దిత్వా తుఫాను కారణంగా సంభవించిన భారీ వర్షాల కారణంగా తమిళనాడులోని డెల్టా జిల్లాల్లో 149 పశువులు చనిపోయాయని, 57,000 హెక్టార్ల వ్యవసాయ భూములు ప్రభావితమయ్యాయని రామచంద్రన్ వెల్లడించారు. జిల్లా వారీగా వ్యవసాయ నష్టం వివరాలను అందిస్తూ మంత్రి ఇలా అన్నారు. నాగపట్నం 24,000 హెక్టార్లు, తిరువారూరు 15,000 హెక్టార్లు, మైలాడుతురై 8,000 హెక్టార్లు దెబ్బతిన్నాయని, భారీ వర్షపాతం కారణంగా మొత్తం 57,000 హెక్టార్ల వ్యవసాయ భూమి మునిగిపోయిందని ఆయన చెప్పారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సహా 28 విపత్తు ప్రతిస్పందన బృందాలను మోహరించామని, ఇతర రాష్ట్రాల నుండి 10 అదనపు బృందాలు తమిళనాడుకు వచ్చాయని రామచంద్రన్ స్పష్టం చేశారు. ఈ బృందాలను వరదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు పంపి సహాయ, పునరావాస పనులు చేపడతామని ఆయన వివరించారు. తీరప్రాంత, వర్షాభావ ప్రాంతాలలోని జిల్లా యంత్రాంగాలతో ప్రభుత్వ కంట్రోల్ రూమ్ నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని మంత్రి పేర్కొన్నారు.

వారు ఏ సహాయం కోరినా, ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అందిస్తారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, పుదుచ్చేరిలోని కారైకల్‌లో గత 24 గంటల్లో అత్యధికంగా 19 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణ కార్యాలయం నివేదించింది. ఆదివారం ఉదయం 8:30 గంటలకి మైలదుత్తురై జిల్లాలోని సెంబానార్‌కోయిల్‌లో 17 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.




## రెండు బస్సులు ఢీ..

**-11 మంది మృతి, 40 మందికి గాయాలు**



**టి మీడియా, నవంబరు 30,చెన్నై:** రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. ఆదివారం తమిళనాడులోని శివగంగా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ప్రభుత్వ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో 11 మంది మృతి చెందగా, 40 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. శివగంగా రాష్ట్ర రాజధాని చెన్నై నుండి దాదాపు 460 కి.మీ దూరంలో ఉంది. తిరుపత్తూరు ప్రాంతంలోని పిల్లయార్‌పట్టి నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సుల్లో నలిగిపోయిన వారిని బయటకు తీశారు. ఒక బస్సు తిరుప్పూర్ నుండి కరైకుడికి వెళుతుండగా, మరొకటి కరైకుడి నుండి దిండిగల్ జిల్లా వైపు వెళుతోంది. అయితే మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే కొందరు మహిళలు బస్సుల్లోంచి బయటకు దూకారు. ప్రమాదంతో రహదారిరక్తసిక్తమై పోయింది. అత్యవసర బృందాలు గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించాయి. ప్రమాదానికి గల కారణాలు, ఆసుపత్రిలో చేరిన వారి పరిస్థితిపై పోలీసులు, అధికారులు తెలుసుకుంటున్నారు.

